# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామసుబ్బారెడ్డి ఏకగ్రీవం

### ధృవపత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి సాయికాంత్ వర్మ

**కడప, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



ఉమ్మడి వైఎస్సార్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రామ సుబ్బారెడ్డి పొన్నపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సాయి కాంత్ వర్మ తెలిపారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన వైసీపీ అభ్యర్థి రామ సుబ్బారెడ్డి పొన్నపురెడ్డికి సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్,రిటర్నింగ్ అధికారి సాయి కాంత్ వర్మ ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్ బాబు,డిప్యూటీ మేయర్ నిత్యానందా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 28 ఫిబ్రవరి 2023

# ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించండి

### సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేయాలని రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ కోరారు. సోమవారం తన కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి తరలివచ్చారు. వేర్వేరు సమస్యలను వివరిస్తూ వినతిపత్రాలను అందజేశారు. పలు సమస్యలను సబ్‌కలెక్టర్ పరిశీలించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటే డివిజన్ కార్యాలయం వరకు రాకుండా చూడాలన్నారు. మండలస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని తహశీల్దారులను ఆదేశించారు.

# గృహ నిర్మాణ లక్ష్యాన్ని సాధించండి

### జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

### కలెక్టర్ విజయ్ రామరాజు అధికారులకు ఆదేశాలు



**కడప, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

పేదలందరికి ఇళ్ళు నిర్దేశిత లక్ష్య సాధన దిశగా ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని కలెక్టర్ విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పి.డి. కృష్ణయ్యలతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్‌తో పాటు.. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు.. నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామ రాజు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివి, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. అధికారులు సమావేశనికి వచ్చేముందు సమగ్ర నివేదికాలతో అవగాహన కలిగి అడిగిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇంపార్టెన్స్ ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రాధాన్యత భావన నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ప్రయారిటీ బిల్డింగ్స్ కు సంబంధించి.. పురోగతిలో వెనకబాటులో ఉన్న, ఇప్పటికీ బేస్ మెంట్ కూడా జరగని గ్రామాల్లో.. పంచాయితీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఏఈలు ఎం.ఎస్.ఓ.లు ఆయా గ్రామాల్లో జరుగుతున్న గృహనిర్మాణ పనులను అక్కడే బస చేసి నిర్మాణ దశలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఉన్నపాత భవనాలను మరమ్మతులు చేయించాలని అన్నారు. మరుగుదొడ్లు, ప్రహరీ గోడలను, నీటి వసతి, మౌలిక సదుపాయాలను వేగవంతం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, పులివెందుల ఆర్‌డిఓలు వెంకట రమణ, వెంకటేష్, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దాం

### ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి

### కలెక్టర్ గిరీషా పిఎస్

**రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త**



జిల్లాలో పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వివిధ పార్టీల నాయకలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీష పిఎస్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎమ్మెల్సీ ఎని ్నకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సహకారం ఎంతో అవసరమన్నారు. జిల్లాలో 84 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల ఏజెంట్లు గంట ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్‌కు 28 గంటల ముందు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఓటర్లు ఓటు వేసే విధానం గురించి వివరించారు. పోలింగ్ రోజు షాపులు మూసి వేయడం జరుగుతుందన్నారు. మార్చి 9వ తేదీనాటికల్లా ఓటర్లుకు స్లిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక ్కరూ తప్పక పాటించాలి**

**: ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్నికల కమీషన్ సూచించిన నిబందనలు ప్రతి ఒక్కరూ తప ్పక పాటించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఈ ఎన్నికలలో ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమీషన్ జారీ చేసిన ఎంసిసి నిబందనలు, తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రాజకీయనాయకులు విద్వేశాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం నిషేదమన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం ఆద్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఎటువంటి చిన్న సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సా రియా, డిఆర్‌వో సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా క్రమ విక్రయాలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదు-ఎస్పీ

**రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త**



ఎమ్మెలీ ్స ఎన్నికల సందర్బంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మదనపల్లి, రాజంపేట సబ్ డివిజన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వ హించిన పోలీస్‌లు అధికారులు. మదనపల్లి డిఎస్పీ కేనప్ప ఆద్వర్యంలో తుమ్మల తాండాలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి నాటు సారాయి తయారికి పులియబెట్టిన సుమారు 500 లీటర్‌ల బెల్లపు ఊటను ద్వంసం చేసి 10 లీటర్‌ల నాటుసా రాను స్వాధీనం చేసుకున్నారు. మరియు రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్ రెడి ్డ ఆద్వర్యంలో మన్నూరు పోలీస్ స్టేషన్ పరి ధిలోని ఇంద్రానగర్ కాలనీలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాటుసారా సేవిం చడం వల్ల అనేక రకాలైన అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయని కొన్ని సందర్భాలలో మరణము కూడా సంభవింప అవకాశం ఉందని, ఎవరు నాటు సారా జోలికి వెళ్ల కూడదని కోరారు. నాటుసారా విక్రయిస్తున్న వారిపై పిడియాక్ట్ అమ లు పరుస్తాము, అవసరమైతే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమన్నారు. నాటుసారా తయారీదారులకు నాటుసారా తయారీకి కావలసిన ముడిసరుకు అమ్మిన వారి

# భూ కబ్జాలపై రెవిన్యూ అధికారుల చర్యలు

**అట్లూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న విఆర్‌వో దస్తగిరి, విఆర్‌ఏలు,

మండల పరిధిలోని మాడపూరు గ్రామంలో రెవిన్యూ పొలం సర్వే నెంబర్ 1039 లోని భూమిని సోమవారం విఆర్వో, విఆర్‌ఏలు పరిశీలించి ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కంచెకు నిప్పు పెట్టడం జరిగింది. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం వద్ద మండల రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. వివరాలలోకి వెళితే ఆదివారం అట్లూరు మండలంలోని మాడపూరు గ్రామంలో పొలం సర్వే నెంబర్ 1039 లో సుమారు 5 ఎకరాలు రస్తా పోరంబోకు ప్రభుత్వ భూమిని అధికారులు లేని సమయంలో జేసీబి ద్వారా కంప చెట్లను తొలగించి చుట్టూ కంచె వేసి దౌర్జన్యంగా కబ్జాకు పాల్పడినట్లు గ్రామస్తుల వివరాల మేరకు 75 సంవత్సరాలుగా బీడుగా ఉన్న పొలాన్ని కొందరు ఆక్రమించినట్లు వివరించారు. మాడపూరు పంచాయతీ పరిధిలోని నకిలీ పట్టా లను సృష్టించే సిద్ధహస్తుడిగా అతనికి గుర్తింపు ఉందని, రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలంలో భూ ఆక్రమణలు ఎక్కువయ్యాయని మండల ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు మేల్కొని ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై పోలీసుల దాడులు

**- అంతర్ రాష్ట్ర స్మగ్లర్‌తో పాటు ఆరుగురు అరెస్ట్**

**- 40 ఎర్రచందనం దుంగలు, 2 వాహనాలు, 4 మోటారు సైకిళ్లు, 7 సెల్‌ఫోన్లు, 5 గొడ్డెళ్లు స్వాధీనం**

**- ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు**

**- విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



**కడప క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై పోలీసులు అకస్మిక దాడులు నిర్వహించారు. బి.మఠం పరిధిలోని రామాపురం సమీపంలో ఉన్న లంకమల్ల అటవీ ప్రాంతం నుంచి ఈ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న స్మగ్లర్లపై సిబ్బంది దాడులు నిర్వహించి అంతర్ రాష్ట్ర స్మగ్లర్‌తో పాటు ఆరుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి ఒక టన్ను బరువు గల 40 ఎర్రచందనం దుంగలు, 1 గూడ్స్ వాహనం, 1 స్కార్పియో, 4 మోటారు సైకిళ్లు, 7 సెల్‌ఫోన్లు, 5 గొడ్డెళ్లు, ఒక ఎలక్ట్రానిక్ కాటా యంత్రం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఎస్పీ ఎర్రచందనం అక్రమ రవాణా వివరాలు వెల్లడించారు. తనకు రాబడిన సమాచారం మేరకు ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప ఆర్ఎస్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగ భూషణం, వారి సిబ్బంది కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, జమ్మలమడుగు అర్బన్ సీఐ సదాశివయ్య, కొండాపురం ఎస్సై సత్యనారాయణ, కలమల్ల ఎస్సై శివప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో కిండాపురం మండలం తాడిపత్రి-ముద్దనూరు బైపాస్ రోడ్డులో కొంత మంది స్మగ్లర్లు ఈ దుంగలను లోడు చేస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో అంతర్ రాష్ట్ర స్మగ్లర్ ప్రొద్దుటూరు శ్రీరాంనగర్‌కు చెందిన మండాది భాస్కర్‌రెడ్డితో పాటు నెల్లూరు జిల్లా కు చెందిన కొండేటి శ్రీనివాసులు, అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్ గన్నెవారిపల్లె కాలనీకి చెందిన మూలే రామచంద్రారెడ్డి, పులివెందుల టౌన్‌కు చెందిన తుపాకుల ఖాదర్‌బాషా, అనంతపురం జిల్లా తాడిపత్రి శ్రీనివాస్‌నగర్‌కు చెందిన లక్ష్మీనారాయణరెడ్డి, రాజస్తాన్ రాష్ట్రం ఘర్‌జిల్లాకు చెందిన రాజేంద్ర అనే ఆరుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. భాస్కర్‌రెడ్డిపై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించడంతో పాటు వారికి రివార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు కూడా సమాచారం అందించాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ తుషార్ డూడి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులోని రూ.10.25లక్షలు స్వాహా

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డులో పని చేస్తున్న ఓ ఉద్యోగి రూ.10,25,825 స్వాహా చేసినట్లు సోమవారం వెలుగులోకి వచ్చింది. అక్కడే పని చేస్తున్న కార్యదర్శి 2022 జూన్‌లో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డులో బదిలీపై ఇక్కడికి వచ్చారు. అప్పటి నుంచి ఆయన రోజు వారీగా అన్ని అకౌంట్లు పరిశీలిస్తూ ఉండేవాడు. అయితే ఈయన రాకముందు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు అకౌంట్ నందు రూ.6,06,940 ఆఫీసు ఖర్చులు సంబంధించి ఉండేది. అయితే ఈ మొత్తాన్ని ఎవరికి తెలియకుండా కార్యదర్శి ఒక్కడే రోజు కొద్ది కొద్దిగా డబ్బులు కాజేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డు ఖాతాలో రూ.11,006 మాత్రమే ఉంది. అంటే ఇప్పటికి ఆయన మార్కెట్ యార్డు ఖాతాలో నుంచి రూ.5,95,934 స్వాహా చేసినట్లు ఉంది. అంతే కాకుండా అక్కడే పని చేస్తున్న ఓ ఉద్యోగి సూపర్‌వైజర్ రవణమ్మ ఖాతాలో పీఎఫ్ కింద రూ.7,23,131 ఉండేది. ఈమె ఖాతాలో నుంచి 4,29,891 మార్చుకున్నారు. అంటే మొత్తం తన చేతి వాటం ఉపయోగించి 10,25,825 స్వాహా చేసినట్లు రికార్డుల్లో కనిపిస్తున్నాయి. అయితే ఈ విషయం అటు, ఇటు తిరిగి ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి దృష్టికి వెళ్లగా ఆ ఉద్యోగిని ప్రశ్నిస్తే డబ్బులు చెల్లిస్తానులే అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. ఈ విషయంపై వెంటనే ఛైర్మన్ రాష్ట్ర కమిషనర్, జేడీ, ఏడీఎంలకు తెలిపారు. వెంటనే వారు జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు, ఏటీఎం లావణ్యలు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ చేరుకొని రికార్డులు పరిశీలించారు. అయితే ఈ మొత్తాన్ని అక్కడ పని చేస్తున్న కార్యదర్శి మార్చుకొని స్వాహా చేసినట్లు అధికారులు ఛైర్మన్ తెలిపారు. ఏది ఏమైనా అక్కడ పనిచేస్తున్న ఉద్యోగి సోమవారం విధులకు దుమ్మా కొట్టారు. అయితే ఈ వ్యవహారమంతా ఎన్ని రోజుల నుంచి సాగుతుందో ఎవరూ పట్టించుకోలేదు. మార్కెట్ యార్డు ఛైర్మన్ నిజాయితీగా అన్ని అక్రమాలను బయటపెట్టారు. అధికారులు రికార్డులు పరిశీలించి కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లర్లపై పోలీసుల దాడులు

**- 40 దంగలు స్వాధీనం**



స్వాధీనం చేసుకున్న దుంగలు, స్వాధీనం చేసుకున్న వాహనాలు

**కొండాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

కొండాపురం మండలంలోని తాడిపత్రి-ముద్దనూరు బైపాస్‌రోడ్డు పక్కన ఉన్న బుజ్జి బీసీ నిమ్మతోట పక్కన కొంతమంది స్మగ్లర్లు వారి యొక్క వాహనాల ద్వారా ఎర్రచందనం దుంగలు చేయుచుండగా ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అధికారులు, కొండాపురం పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకునేందుకు ప్రయత్నాంచారు. అయితే స్మగ్లర్లు పోలీసుల పైకి రాళ్లు, గొడ్డళ్లతో ఎదురు దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు చాకచక్యంగా వారి నుండి తప్పించుకుని సిబ్బంది సహాయంతో కరుడుగట్టిన అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ అయిన మండాది భాస్కర్‌రెడ్డి, అతని అనుచరులు ఐదు మందిని అరెస్టు చేయగా మిగిలిన ఐదుగురు తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుండి 40 ఎర్రచందనం దుంగలు, అక్రమ రవాణా కోసం ఉపయోగించిన ఒక గూడ్స్ ట్రాన్స్‌పోర్టు వాహనం, ఒక స్కార్పియో వాహనం, నాలుగు మోటారు సైకిళ్లు, 7 సెల్‌ఫోన్లు, ఐదు గొడ్డళ్లు, ఒక ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, ఒక ప్లాస్టిక్ సీల్ వేయడానికి ఉపయోగించే బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా ఆరోగ్యంపై ఆర్ఎంపిల పడగ...!

### పేరుకు మందుల అంగడి... చేసేది భారీ వైద్యం

### 10 కూడా చదవనివారు ఇక్కడ డాక్టర్

### అనుమతులు ఉన్నాయా అని అడిగితే బెదిరింపులు

### ఇంత జరుగుతున్నా ప్రేక్షకపాత్రలో మండల వైద్యాధికారులు

**నందలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వైద్యం చేస్తున్న చిత్రం

నందలూరు మండలంలో వైద్యం అంగట్లో సరుకులాగా అయ్యింది. వైద్యులు అంటే అతనికి ఒక డిగ్రీ, భారత ప్రభుత్వం నుండి అనుమతి ఉండాలి. దీనికి భిన్నంగా తయారైంది ఇక్కడ పరిస్థితి. ఎటువంటి అర్హత లేకున్నా అంగట్లో కొన్ని పత్రాలతో డాక్టర్‌గా అవతారం ఎత్తి లక్షలు దోచుకుంటున్నారు. ప్రాణం అంటే ఎవరికైనా భయం దానిని బాగా వంటపట్టించుకుని ప్రజా ఆరోగ్యంతో కొంతమంది ఆర్ఎంపిలు చెలగాటం ఆడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న దీనిపై స్థానికంగా ఉన్న మండల వైద్యాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడం చూస్తుంటే ఇందులో వారికి ఎంత వాటా వెలుతుందో అని స్థానికులు అంటున్నారు. ఆర్ఎంపిలు చేయాల్సిన వైద్యం జ్వ రంకు, తలనొప్పికి మాత్రలు ఇవ్వాలి అంతకుమించి రోగికి వైద్యం చేయకూడదు, కానీ ఇక్కడ ఒక సీనియర్ చేసే వైద్యం కూడా చేయాలని ఆర్ఎంపిలు చూస్తున్నారు. వీరు మందులు సొంతంగా ఇస్తారు. ఎటువంటి చీటి ఉండదు. ఏదైనా మందు వికటిస్తే వారివద్దకు వెళ్లి అడిగితే అది నేను ఇవ్వలేదు అని నువ్వు ఎక్కడ తెచ్చుకున్నావో అని రోగులను బెదిరించడం జరుగుతుంది. మండలంలో పుట్టగొడుగుల్లా వైద్యశాలలు వస్తున్నాయి. వారికి అనుమతులు ఎలా వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది ఎవరు? ఇంత జరుగుతున్నా మండల వైద్యాధికారులు వారిపై ఎటువంటి తనిఖీలు కాని, చర్యలు కానీ చేపట్టకపోవడం పలు సందేహాలకు తావిస్తుంది. ప్రభుత్వ వైద్యాధికారులను వివరణ కోరగా ఆర్ఎంపిలు చేస్తున్న వైద్యం గురించి తెలియదని వాటిపై తనిఖీలు నిర్వహించి మోతాదుకు మించి వైద్యం చేస్తున్నట్లు ఉంటే వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసేది లేదని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి ఈ వైద్య మాఫియాను అరికట్టేందుకు ముందడుగు వేస్తారో నాయకుల ఒత్తిళ్లతో ఆగిపోతారో వేచి చూడాలి.

# అగ్నికి ఆహుతైన మామిడితోట-రైతు మృతి

**పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**



అగ్ని కి ఆహుతైన మామిడి తోట, మతిచెందిన రైతు సహదేవయ్య

అగ్నికి ఆహుతైన మామిడి తోటను కాపాడుకునే ప్రయత్నం లో రైతు సహదేవయ్య ఆ మంటలలో చిక్కి ఆహుతైన దారుణం పీలేరు మండలం మేళ్లచెరువు పంచా యతీ మేళ్లచెరువు హరిజ వాడలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు హరిజనవాడకు చెందిన రైతు సహదేవయ్యకు 3.50 ఎకరాలు మామిడితోట ఉంది, మామిడితటో సస్యరక్షణ చర్యలలో భాగంగా మామిడితోటను కంటికి రెప్పలా కాపాడుకునేవాడు. ఈ క్రమంలో తోట వద్ద ఉన్న సహదేవయ్య ఉన్నట్టు ఉండి మామిడితోటకు నిప్పుఅంటుకోవడం గుర్తించాడు. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మామిడితోటను చూసి లబోదిబో మంటూ వెళ్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలో అసలే ఎండాకాలం దీనికితోడు అగ్ని మంటలు ఎగిసి పడటంతో మంటలలో చిక్కి ఊపిరిఆడక మతిచెందాడు. విషయం తెలుసుకున ్న గ్రా మస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని విలపించారు. సమాచారాన్ని అధికారుల దష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో డబ్బులు కాజేస్తున్న అంతర్‌రాష్ట్ర నేరస్తుడు అరెస్ట్

**- ల్యాప్‌టాప్, 2 సెల్‌ఫోన్లు, 14 డెబిట్, క్రెడిట్ కార్డులు స్వాధీనం**

**- విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్**

**కడప క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో మోసం చేసి డబ్బులు కాజేస్తున్న అంతర్‌రాష్ట్ర నేరస్థుడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రజత్ సక్సేనాను సైబర్ టీం, బద్వేలు పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అతని వద్ద నుంచి ల్యాప్‌టాప్, 2 సెల్‌ఫోన్లు, 14 డెబిట్, క్రెడిట్ కార్డులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ విషయాన్ని వెల్లడించారు. బద్వేల్ పీఎస్‌లో క్రైం నెంబర్ 3/2023 420 సెక్షన్ కింద ఒక కేసు ఇటీవల కాలంలో నమోదు చేయడం జరిగిందని ఫిర్యాది ఓ ప్రైవేటు ఉద్యోగం కోసం వాట్సాప్ ద్వారా వచ్చిన లింక్‌ను ఓపెన్ చేయగా పార్ట్‌టైం జాబ్‌కు అర్హుడని రోజు రూ.3వేలు సంపాదించవచ్చని చాటింగ్ ద్వారా కొంత డబ్బు ఇవ్వడంతో పాటు అలాగే ఒక ప్రొడక్ట్‌పై పెట్టుబడి పెట్టి ప్రమోట్ చేయడంతో పాటు తద్వారా ఎక్కువ మంది కస్టమర్లకు వస్తువులను అమ్మితే కమీషన్‌తో పాటు పెట్టుబడి పెట్టిన దానికి వడ్డీ కూడా ఇస్తామని నమ్మించి 16 సార్లుగా రూ.10.20లక్షలు నగదును ఆన్‌లైన్‌లో రజిత్ సక్సేనాకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు కేసు వివరాలను ఎస్పీ వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏఎస్పీ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి రాజస్థాన్ రాష్ట్రానికి వెళ్లి అక్కడ ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన ముద్దాయి బీటెక్ వరకు చదివి ప్రైవేటు ఉద్యోగంచేస్తూ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇతన్ని అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిని సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు. మిగిలిన వారు కూడా ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ తుషార్ డూడి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గరికపాటి నరసింహారావు ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఉద్యానవనము అమ్మవారి శాలతోటలో ఆదివారం బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు శ్రీ కావ్యకంఠ వాసిష్ఠ గణపతిముని రచించిన ఉమా సహస్రం పై బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనము గావించుచూ ఆయన రచించిన శ్లోకాలు ఒకరోజుకు ఆరు చొప్పున చదువుతూ వేయిశ్లోకాలు ముఖ్యమైనవి వల్లించి దాని తాత్పర్యమును చెబుతూ మనిషి జీవితంలో ఆశను వదులుకుంటే మనిషి బాగుపడతాడని -సుఖపడతాడని ఈర్ష్యాద్వేషాలు వదులుతే అప్పుడు దేవుడు కరుణిస్తాడని మీరు ప్రతినిత్యం ఓం నమశ్శివాయ ఓం నమో నారాయణ కానీ శ్రీమాత్రే నమః అని సాధనచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని దేవుడు మీరు తీసుకునే శ్వాస ద్వారానే మీకు మంచి చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ అధ్యక్షులు బుసెట్టి రామ్మోహన్రావు ప్రసంగిస్తూ గురువు ప్రవచనములో చెప్పిన ప్రకారం ఆర్యవైశ్యసభ సామాజికసేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేస్తూ తర్వాతి రోజులలో కూడా బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనములు చెప్పవలసినదిగా సభాముఖముగా వారిని కోరారు. తదుపరి ఆర్యవైశ్య సభ గరికపాటి నరసింహారావుని ఘనంగా సత్కరించినది. ఈ కార్యక్రమమునందు ఆర్యవైశ్యసభ అధ్యక్షులు. బుశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి మురికి సుబ్రమణ్యం, కోశాధికారి మిట్టా శంకర్బాబు మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించారు.

# గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

## ప్రిన్సిపల్ సునిత

గోపవరం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;

మండలంలోని మడకలవారిపల్లె గురుకుల పాఠశాల ప్రవేశానికి దరకాస్తులు చేసుకోవాలి ఆ పాఠశాల ప్రిన్సిపల్ సునిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతికి,ఇంటర్ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఏపి సాఫికిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ తాడేపల్లె గుంటూరు జిల్లా ఆద్వర్యంలో డా,బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల( కలాశాల) కడప జిల్లా గోపవరం మండలం మడకలవారిపల్లె నందు 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశానికి బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ అవకాశం మార్చి 24 వరకూ ఉంటుందన్నారు.అదే విదంగా ఏప్రిల్ 23న 10 గంటలనుండి 12 వరకూ 5వ తరగతికి ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తారు.అదే రోజున 2 గంటల నుంచి 4 గం,వరకూ ఇంటర్ విద్యార్దులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవాలన్నారు.

# నేటితో ముగియనున్న ఈ క్రాప్ నమోదు గడువు



గోపవరం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;

నేటితో ఈ క్రాప్ నమోదు గడువు ముగుస్తుందని మండల వ్యవసాయాదికారి అరవింద నాయక్ అన్నారు.మండలంలోని రచాయిపేట. టి సంద్రపల్లెలలోని వ్యవసాయ సచివాలయాలలో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజంలో ప్రస్తుతం 682 ఎకరాల పైర్లకు ఈ క్రాప్ నమోదు చేసారన్నారు. ఇందుకు సంబందించిన కేవైసి గడువు నేటితో ముగియనున్నదన్నారు. ఈ క్రాప్ చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలైతాయన్నారు.ఇంకా ఎవరైనా రైతులు ఈ క్రాప్ చేయించకుంటే వెంటనే చేయించాలన్నారు. ప్రతి రైతూ ఈ అవకాశాన్ని నద్వినియోగ పరచు కోవాలన్నారు.కార్యక్రమంలో ఆ గ్రామ వాలెంటర్లు, జడ్పిఎస్ఎప్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రలో అబ్దుల్ కరీం



చాపాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగలం పాదయాత్ర తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం భాగ్యనగరంలో బీసీ సామాజిక వర్గీయుల సమావేశం అనంతరం నారా లోకేష్ తో పాదయాత్రలో పాల్గొన్నట్లు టిడిపి. ఎన్నారై. తొట్టి అబ్దుల్ కరీం తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలి



లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ప్రభుత్వ వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఐఎఫ్ఎస్ నాయకుడు సాయికుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టడం లేదని వార్డన్లు అందుబాటులో లేకుండా వేరే ప్రాంతాల నుంచి రెండు రోజులకొకసారి వస్తున్నారని స్థానికంగా ఇక్కడే ఉండి విద్యార్థినిలకు అన్ని అందేటట్లు చూడాలన్నారు. వర్కర్లు పెత్తనం ఇచ్చి సక్రమంగా పిల్లలకు మెనూ ప్రకారం పెట్టడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వార్డ లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హైవేలో వాహనాల తనిఖీ



ముద్దనూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు, ముద్దనూరు హైవేలో వాహనాల తనిఖీ కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ముద్దనూరు మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వీంభద్రుడు ఇక్కడ వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు, ముద్దనూరు పట్టణంలోని హైవేలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన వివరించారు.

# రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రెడ్ల సేవా సంఘం వారు భాగస్వాములైనారని సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాదాపు 500 మంది ప్రజలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ సభ్యులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓం శాంతి ఆధ్వర్యంలో కైలాస పర్వత సందర్శనం



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మోడంపల్లి ఓం శాంతి కేంద్రం నందు 25 నుండి 28 వరకు మోక్షగుండం వీధి ఓం శాంతి భవన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ద్వాదశ జ్యోతిర్లింగ సందర్శనం, సోమవారం సాయంత్రం కైలాస పర్వత సందర్శనం నిర్వహించారు. నాట్య విశారద మోహిదీన్ ఖాన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 30 అడుగుల శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు బి కే పావని, బికె ఆరతి, జయంతి, జ్యోతి, రామకృష్ణ, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్తయిన గడపగడపకు మన ప్రభుత్వం

## అదే స్ఫూర్తితో జగనన్న ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం

## ఎమ్మెల్యే రాచమల్లు వెల్లడి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నేటితో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తి అయిందని రాష్ట్రంలో మొదటగా పూర్తయిన నియోజకవర్గంగా నిలవడం సంతోషకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ నందు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేసేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించిన సీఎం జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా రూరల్ పరిధిలో మురుగునీటి కాలువలు విద్యుత్తు సమస్యలను అధికంగా ప్రజలు తన దృష్టికి తెచ్చారన్నారు. పట్టణ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నందువల్ల ఎలాంటి సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురాలేదన్నారు. కేవలం వ్యక్తిగత ఆర్థిక సమస్యలు మాత్రమే తన దృష్టికి రావడంతో అక్కడికక్కడే సహాయం చేశామన్నారు. అందుకు మున్సిపల్ పాలక మండలి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో 82 సచివాలయాలు ఉండగా రెండు మండలాలు 30 గ్రామ పంచాయతీలు అందులో 49 గ్రామాలు మొత్తం 93 వేల గృహాలను నేరుగా కలుసుకోవడం గర్వంగా ఉందన్నారు. గుర్తించిన సమస్యలను ప్రతి సచివాలయానికి 20 లక్షలతో మొత్తం 16 కోట్ల 40 లక్షలతో పరిష్కారం చూపినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెనుప్రమాదం



కమలాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కమలాపురం మండలం పందిళ్లపల్లెకు సమీపంలో హైవేపై ఉన్న భైరవేశ్వరస్వామి దేవాలయం వద్ద కడప నుంచి అనంతపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు ను అతి కష్టం మీద ఒక పక్కకు ఆపగా ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అక్కడ ఉన్న మలుపు దాటిన తరువాత ఘటన జరిగి కొంత మేర మేలైందని పొరపాటున మలుపు వద్ద ఘటన జరిగి ఉంటే బస్సు వేగానికి బస్సు పక్కనే ఉన్న తగ్గులో ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడేదని ప్రయాణికులు చర్చించుకున్నారు. డ్రైవర్ చాకచక్యంగా ఒకపక్కకు బస్సు ను నిలపడంతో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని డ్రైవర్ అప్రమత్తతతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని బస్సులోని ప్రయాణికులు తెలిపారు.

### ఆర్టీసీ నిర్లక్ష్యం

ఆర్టీసీ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఒక ఎక్స్‌ప్రెస్‌ను రోడ్డు పైకి అనుమతించే ముందు బస్సు కండీషన్‌ను సరి చూసుకోకుండా ఎలా బయటికి పంపుతారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ బస్సులో గమ్యస్థానాలకు పంపించారు.

# వెన్నెల ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన



కమలాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

చిన్నపిల్లల్లో విద్యార్థి దశ నుంచే సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి సైన్స్ ఫేర్‌లు ఉపయోగపడతాయని ఎంఈవో జాఫర్ సాదిక్ అన్నారు. సోమవారం పట్టణంలోని వెన్నెల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లల చేత పలు విషయాలపై విజ్ఞాన ప్రదర్శన చేశారు. ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను ప్రారంభించిన ఎంఈవో జాఫర్ సాదిక్ పిల్లలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకిస్తూ వారు చేసిన ప్రదర్శనలపై పిల్లల్ని ప్రశ్నించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్కూళ్లలో సైన్స్ ఫేర్‌లు జరిపే విధంగా ప్రణాళికలు చేశారని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అన్నీ ఈ ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. వెన్నెల పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయినిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రదర్శనలో పట్టణంలో వేదాస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి



దువ్వూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల తహసీల్దారు రమాకుమారి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్‌లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇందులో స్పందనలో వచ్చే సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు విచారించి నివేదికలు ఇవ్వాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ల లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశాల్లో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల కోసం పాటుపడతా..



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

దళితుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం మరింత కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు.

# గంగమ్మ దేవరలో పాల్గొన్న టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్రకన్వీనర్ గురిగింజకుంట శివ



రాయచోటి రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట పాలెం గొల్లపల్లి గ్రామం, చిన్నపోతులవారిపల్లెలో ఏడు సంవత్సరాలకు ఒక సారి జరిగే గంగమ్మ దేవర సందర్భంగా గ్రామస్థుల పిలుపు మేరకు దేవరకు విచ్చేసిన ఉమామహేశ్వర్‌నాయుడు శాలువాతో ఘనంగా సన్మానించారు. వీఆర్వో సాంబశివనాయుడు, నందీశ్వర్‌నాయుడు, డీలర్ ఆంజనేయులు నాయుడు, చంద్రశేఖర్ నాయుడు ఇచ్చిన విందులో ముఖ్య అతిథిగా పాల్గొని వారు ఇచ్చిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్ నాయుడు, విజయభాస్కర్‌నాయుడు, రమణారెడ్డి, రమేష్ నాయుడు, రామప్ప నాయుడు, రెడ్డి మల్లప్ప నాయుడు, వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఉద్యోగులను ఏనాడు గౌరవించలేదు

## వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఏనాడు గౌరవించలేదని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు చదువు చెప్పడం కాకుండా మిగతా అన్ని పనులు అప్పగించి వేధించారన్నారు. పీఆర్సీ బకాయిలు, రిటైర్మెంట్ బకాయిలు వేల కోట్లు బకాయిలు ఉంచి పోయారన్నారు. గత ప్రభుత్వంలో కూడా జీతాలు ఇవ్వడానికి నెల, రెండు నెలలు పట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో ఉద్యోగుల ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేశారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక చర్యలను తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో మళ్లీ నారాసుర పాలన రావాలని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. లోకేష్ తన భాషను సంస్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# ఇదేం కర్మ మన రాష్ట్రానికి



కమలాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణం నగర పంచాయతీ పరిధిలోని 7 వార్డుల పరిధిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కమలాపురం నగర పంచాయతీ టీడీపీ నాయకులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించి మన కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందామని తెదేపా నేతలు ప్రజలకు అవగాహన కల్పించారు. 7వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రజల అభిప్రాయాలు సేకరించి నిర్దేశించిన ఫోన్ నెంబరు 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వమని రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి, జంపాల నరసింహారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, దాది రామయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, గంగవరం ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బోయిళ్ల రామమునిరెడ్డి, బోయిళ్ల శంకర్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి



రామాపురం.ఫిబ్రవరి27 ప్రభాతవార్త

ఆరోగ్యంపట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా.విజయ్‌కుమార్ మండల విద్యాశాఖాధికారి రామక్రిష్ణుడు తెలిపారు. మండలంలోని నీలకంఠరావుపేట ఎస్సీ బాలికల వసతి గృహన్ని సోమవారం వారు హాజరై బాలికల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు హాజరుపట్టీ, మరుగుదొడ్లు, పరిసరాలను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని నీరు ఎక్కువగా తాగాలన్నారు. చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అనుపమ, హాస్టల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ విద్యార్థిని ప్రీతిభాయ్ మృతి బాధాకరం



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

సోమవారం కడప అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రీతి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షుడు డా.ఐ.శివానాయక్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట స్వామి నాయక్‌లు మాట్లాడుతూ మెడికల్ విద్యార్థిని ప్రీతి భాయ్ హత్యకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ భూతం వలన దళిత గిరిజనులు ఎక్కువ శాతం బలై పోతున్నారని బాధను వ్యక్తం చేశారు. ర్యాగింగ్‌ను అరికట్టడానికి చట్టాలు తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. యూనివర్శిటీలలో ఆంటీ ర్యాగింగ్ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేస్తే విద్యార్థులు చదువుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయక్, బంజారా సేవా సంఘం నాయకులు జగన్ నాయక్, వెంకట శివా, చంద్రశేఖర్, అంకుశం, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ, అంజినాయక్, బాలాజీ నాయక్, మహిళలు సరోజమ్మ, శాంతి, భాగ్యలక్ష్మి, మహేశ్వరి పాల్గొన్నారు.

# వంకను మింగుతున్న కబ్జాదారులు

## - వంకలు, వాగుల మాయంతో నీరంతా ఇళ్లలోకి

## - దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం (డీజీహెచ్‌పీఎస్)

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ధన దాహానికి ప్రభుత్వ స్థలాలేవీ సరిపడక చెరువులు, వంకలు, వాగులు, స్మశానాలు సైతం మింగేస్తున్నారని దళిత, గిరిజన హక్కుల పోరాట సంఘం (డీజీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు నాగరాజు, వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం వంకల ఆక్రమణలపై గ్రీవెన్స్ సెల్‌లో కడప మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కాయపల్లె పొలం సర్వే నెంబర్ 622/2లోని వాగు పరంబోకు భూమిని సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గతంలో ఇచ్చిన ఫిర్యాదును ఇంత వరకు పరిష్కరించలేదని, దాని కారణం చేతనే కబ్జాదారులకు అడ్డు అదుపు లేకుండా వాగును చదును చేసి ప్లాట్లు వేసుకొని కోట్ల రూపాయల ప్రభుత్వ సంపదను గండి కొడుతున్నారని వారు ఆరోపించారు. వంకలు, వాగులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం ద్వారా వర్షాలు పడిన ప్రతి సారి నీరు ఇళ్లల్లోకి చేరుతోందని దీనివలన తీవ్ర ప్రమాదం జరగనుందని సంబంధిత అధికారులు వాగులను ఆక్రమిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాగులు, వంకలను యథావిధిగా ఉంచాలని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం కోరుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీహజరత్ సయ్యద్ యూసఫ్‌షాఖాద్రి ఖుతబ్ (ఉరుఫ్) ఉరుసు మహోత్సవం



రాయచోటి రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో మార్చి 3, 4 తేదీల్లో జరిగే శ్రీహజరత్ సయ్యద్ యూసఫ్ షా ఖాద్రి ఖుతబ్ (ఉరుఫ్) రాయచోటి పెద్ద దర్గా గాలివీడు మస్తాన్ (దివానే సాహెబ్) వారి ఉరుసు మహోత్సవానికి హాజరు కావాలంటే వైఎస్ఆర్‌సీపీ ముస్లిం మైనార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్ ఉరుసు నిర్వాహక సభ్యులు షేక్ ఇషాక్, మహబూబ్ అలీ ఖాన్, షేక్ జమాల్, షేక్ ఇమ్రాన్, పఠాన్ మహబూబ్, సయ్యద్ జావిద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి బెపారి మహ్మద్‌ఖాన్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. తమ కోరిక మేరకు తప్పకుండా ఉరుసుకు హాజరవుతానని అందరూ కలిసి మెలసి ఉరుసును ఘనంగా జరుపుకోవాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు తప్పక ఈ పంట నమోదు చేసుకోవాలి

## - మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి



జమ్మలమడుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని రైతులందరూ రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని అలాగే ఈకేవైసీ ఈనెల 28వ తేదీ లోగా చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2310 మంది రైతులు 6160 ఎకరాల్లో రబీలో 36 రకాల పంటలు సాగు చేశారన్నారు. ఇప్పటి వరకు క్షేత్రస్థాయి సిబ్బంది 2150 మంది రైతులకు 5795 ఎకరాలకు ఈకేవైసీ పూర్తి చేయించారని తెలిపారు. ఇంకా మండలంలో 160 మంది రైతులకు గాను 365 ఎకరాల్లో ఈకేవైసీ పెండింగ్ ఉందని కావున మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు ఈకేవైసీ, పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# యువతకు స్ఫూర్తి చంద్రశేఖర్ ఆజాద్ : డీవైఎఫ్ఐ



జమ్మలమడుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ప్రస్తుతం నేటి యువతకు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తి అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగు స్థానిక ఎన్జీవో కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అని కానీ స్వాతంత్ర్య కాంక్ష కోసం ఆయన పేరు చివర ఆజాద్ అని పెట్టుకున్న మహానుభావుడు అన్నారు. ఆజాద్ అంటే స్వేచ్ఛ అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఆయన పాత్ర చెరిగిపోనిదన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ ఆదర్శాలను పాటించి అడుగుజాడల్లో నడిచినప్పుడే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు సుభాష్, రాఘవ, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహారదీక్ష వాయిదా

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

బహులార్థ పశువైద్యశాలలో సరెండర్ చేసిన పశువైద్య సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సోమవారం నుంచి కడప కలెక్టరేట్ ఎదురుగా జరగాల్సిన రిలే నిరాహార దీక్షలు, ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను పాటిస్తూ వాయిదా వేసినట్లు పశుసంవర్ధకశాఖ బహుళార్థ పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ డా.చిన్న అచ్చన్న విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ ప్రభుత్వం వారిని 15 రోజుల క్రితం ఫిబ్రవరి 27 నుంచి జరగాల్సిన రిలే నిరాహారదీక్షకు అనుమతి మంజూరు నిమిత్తం సమ్మె నోటీసు సమర్పించడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం నుంచి అనుమతులు రాలేదని, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందు వలన తాత్కాలికంగా రిలే నిరాహారదీక్షలు వాయిదా వేశామన్నారు. అయితే 2023 మార్చి 25వ తేదీ లోపు సరెండర్ చేసిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనని పక్షంలో మార్చి 27వ తేదీ నుంచి రిలే నిరాహారదీక్ష కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఏ రాజకీయ పార్టీకి గులాం గిరి చెయ్యం

## - ఓట్లు మావే.. సీట్లు మావే..



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ఇక నుంచి ఏ రాజకీయ పార్టీకి ముస్లిం మైనార్టీలు గులాం గిరి చేయరని రాబోయే 2024 ఎన్నికల్లో ఓట్లు మావే.. సీట్లు మావే అనే నినాదంతో ముందుకు వెళ్తామని ఏపీ ముస్లిం ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో ముస్లిం ఐక్యవేదిక నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 90 నియోజకవర్గాల్లో గెలుపోటు ప్రభావితం చేసే సత్తా ముస్లింలకు ఉందని అలాంటప్పుడు మన ఓట్లు మన వారికి వేస్తే దాదాపు 35 నియోజకవర్గాల్లో ముస్లింలు గెలుస్తారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో పర్యటించి ముస్లింలను చైతన్య పరుస్తామని తెలిపారు. అనంతరం ముస్లిం ఐక్యవేదిక మచిలీపట్నం కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు జియావుల్ రెహమాన్, రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ, అధికార ప్రతినిధి సయ్యద్ ఖలీల్, అబ్దుల్ కలాం, షేక్ సలావుద్దీన్, సయ్యద్ నూర్, షేక్ బాజీ, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కార్మికులకు పని భారం తగ్గించండి కలెక్టర్ గారూ!



కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కడప కార్పొరేషన్‌లో మొత్తం వెయ్యి మంది కార్మికులుంటే అందులో 354 మంది ఇంజినీరింగ్ కార్మికులున్నారని సీఐటీయూ నగర కార్యదర్శి వెంకట సుబ్బయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కార్మికులకు అదనపు పనులు, పన్ను వసూలు, మెడిటింగ్‌లు లేకుండా వారి పనులు వారు చేసుకునేలా చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ జీవో నెంబర్ 7 ప్రకారం జీతాలివ్వాలని, తెల్లవారు జామున మీటింగ్‌లు రద్దు చేయాలని, రైన్‌కోట్‌లు, మౌలిక పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# ఆకాశం ఎందుకు నీలంగా ఉంటుంది పుస్తకావిష్కరణ



కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

జన విజ్ఞాన వేదిక కడప జిల్లా కమిటీ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సీవీ రామన్ రచించిన ఆకాశం ఎందుకు నీలంగా ఉంటుంది పుస్తకాన్ని తెలుగులో ఎంవీ చలపతి అనువాదం చేసిన పుస్తకాన్ని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మరియు సైన్స్ ఫ్యాకల్టీ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు సర్ సీవీ రామన్ అని అన్నారు. యూరప్‌కు నౌకలో వెళ్లేటప్పుడు సముద్రం, మంచు కొండలు, ఆకాశం ఎందుకు నీలంగా ఉన్నాయని తనకు తాను ప్రశ్నించుకున్నారు. దాని మీద పరిశోధనలు చేశారు. ఆకాశం నీలంగా ఉండడానికి కాంతి పరిక్షేపణం కారణమని కనుగొన్నారు. దీన్నే రామన్ ఫలితం అంటారు. దీనికి 1930లో నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిటీ ఉపాధ్యక్షులు రాయల్ కరీముల్లా, ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్లు ఫిజిక్స్ బయ్యపరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆదినారాయణ, భూషణంరెడ్డి, కెమిస్ట్రీ రాజేశ్వరి, వెంకటలక్ష్మి, బాటనీ రాజశేఖర్‌రెడ్డి, జువాలాజజీ రాజశేఖర్, శ్రీనిత, వీర నాగేం ద్రకుమార్, బయోటెక్నాలజీ కల్పన, జువాలాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మైదుకూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మైదుకూరు మండల పరిదిలోని ముసన్నాయిని పల్లి దగ్గర మెయిన్ రోడ్ లో అధికారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బిక్కి శ్రీను (50) అనే వ్యక్తి గాయపడ్డారు ఇతనిని స్థానికులు108 అంబులెన్స్ లో కడప రిమ్స్ కు తరలించారు. సిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు శ్రీను బంధువులు తెలిపారు. కూలీ పనికివెళ్లే నిమిత్తం రోడ్డు ప్రక్కన నిల్చున్న బిక్కి శ్రీను అనే వ్యక్తిని ముందు వెళ్తున్న వాహనంను దాటబోయే సమయంలో బొలెరో గూడ్స్ వాహనం అదుపుతప్పి మృతుని డికొన్నట్లు స్థానికులు తెలిపారు.హెడ్ కానిస్టేబుల్ రామచంద్రుడు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని అన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ప్రజానమస్యలపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడతూ ప్రజలు స్పందనాలో విన్నవించిన ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నవరత్న పథకాలకు సంబంధించి అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. ఇక భూసమస్యలు, రోడ్లు, పట్టాదారుపాసుపుస్తకాలకు సంబంధించి సబంధిత అధికారుల ద్వారా విచారణ జరిపి పరిష్కరించడం జరుగుతుందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొంటామన్నారు.స్పందనాలో డివిజన్‌లోని మండలాలకు సంబంధించి సమస్యలపై ఆర్డీఓకు విన్నవించారు.

# మున్సిపల్ అస్థులు అన్యాక్రాంతం చేస్తే చర్యలు

కమీషనర్ ప్రమీళ

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మున్సిపల్ ఆస్థులను అన్యాక్రాంతం చేస్తే సంబంధిత వారిపై చర్యలు ఉంటాయని కమీషనర్ ప్రమీళ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ప్రజలు నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో రోడ్లుకు ఇరువైపులా బంకులు ఏర్పాటు చేసి అన్యాక్రాంతానికి పాల్పడితే తక్షణం తొలగించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారస్తులు సహకరించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువ అవుతుండడం వల్ల రోడ్డుకు అడ్డంగా బంకులు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజల ఫిర్యాదుల మేరకు హోప్‌స్కూల్ ముందు ఉన్న బంకులను తొలగించడం జరిగిందన్నారు. స్పందనాలో వచ్చిన సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకొంటామన్నారు.

# సిటిఎం పెద్దచెరువును పరిరక్షించాలి

టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



శ్రీక్రిష్ణదేవరాయుల కాలంలో నిర్మించిన సిటిఎం పెద్దచెరువు కబ్జాకు గురికాకుండా పరిరక్షించాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ నాలుగేళ్ళ కాలంలో భూకబ్జాలు ఎక్కువ అయ్యాయన్నారు. చెరువులను సైతం పూడ్చి లేవుట్లు వేసి అక్రమంగా విక్రయిస్తున్నారన్నారు. కబ్జాలకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువు ఆక్రమణపై కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు. అనంతపురం జిల్లా కదిరిలో సిఐ దురుస ప్రవర్థనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. టిడిపి నాయకులపై నమోదు చేస్తున్న అక్రమ కేసులను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, రామచంద్రనాయుడు, కత్తి రామ్మూర్తి, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# అత్తపై కూతురు అల్లుడు దాడి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

అత్తపై కూతురు అల్లుడు దాడిచేసిన సంఘటన సోమవారం మదనపల్లెలో జరిగింది. బాధితురాలు కథనం మేరకు వివరాలిలావున్నాయి. రూరల్ మండలం కొండామర్రిపల్లె పంచాయితీ పుంగనూరువాండ్లపల్లెకు చెందిన వెంకటరమణ భార్య రమణమ్మ(50)కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నది. ఈమె కుమార్తె లావణ్య, అల్లుడు మల్లికార్జునలు పుంగనూరువాండ్లపల్లెలోని రమణమ్మ ఇంటిలో నివాసం ఉన్నారు. ఇల్లు కట్లుకోవాలని రమణమ్మ చేతి సంతకాలు తీసుకొని అల్లుడు ఆమెకు సంబంధించిన భూమి మొత్తాన్నా తనకే చెందేలా స్టాంపు పేపర్లులో రాయించుకొన్నాడు. విషయం తెలిసిన రమణమ్మ అల్లుడు,కూతురులను నిలదీయడంతో ఇద్దరు కలసి ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో గాయపడిన రమణమ్మ మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎలక్ట్రానిక్స్ రంగంలో కొలువుల జాతర

గెస్టు లెక్చరర్ భరత్

కురబలకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :




ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ రంగం భాగా అభివృద్ది చెందిందని ఇందులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని న్యూజెర్సీ గోల్డ్‌మెన్ స్కాచర్స్ వైస్‌ప్రెసిడెంట్ భరత్ పసల తెలిపారు. సోమవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విద్యార్థులకు కెరీర్ డెవలెప్‌మెంటు ఎలక్ట్రానిక్స్‌పై గెస్టులెక్చరర్ ఆయన నిర్వహించారు. ఈసిఈ విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఆన్‌లాగ్ ఇంటిగ్రేటెడ్ సర్కిట్, శాటిలైట్ కమ్యూనికేషన్ మైక్రోవేవ్ ఇంజనీరింగ్ మైక్రోపాసెసర్స్, మైక్రో కంట్రోలర్స్, టాన్స్‌మీటర్స్, రీజవర్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పరికరాల తయారీ యాంటీనా కమ్యూనికేషన్స్ సిస్టంల గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు సెక్టార్స్‌తో పాటు సాఫ్ట్‌వేరు రంగంలోనూ కొలువులు దేశ విదేశాల్లో పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. విఎల్‌ఎస్ఐ ఐసిలపై అవగాహన పెంచుకొని పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అంశాలపై దృష్టి ఉంచుకోవాలన్నారు. గ్రూపు డిస్కర్షన్‌లో ఎక్కువగా పాల్గొని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిఎస్ఓ డాక్టర్ ఈశ్వర్, అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, విబాగాదిపతి డాక్టర్ రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసుల నిందితులు బైండోవర్

కలికిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



గతంలో మండలంలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులకు సంబంధించిన నిందితులపై బైండోవర్ కేసులు నమోదుచేసి సోమవారం తహశీల్దార్ బాగ్యలత ముందు హాజరుపరిచినట్లు ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కేసులకు సంబంధించిన నిందితుల్లో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి, హెచ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ వెంకటిసిద్దులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎంపిపి నూర్జుహాన్

కలికిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటిసమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలికిరి మండల ఎంపిపి వేంపల్లి నూర్జుహాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటిసమస్య ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని ఎంపిపి పేర్కొన్నారు. ఎంపిడిఓ గంగయ్య మాట్లాడుతూ కలికిరి పంచాయితీలో ఇప్పటికే మంచినీటిసమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిషత్ నిధులతో ఐదు వాటర్‌ప్లాంటు నిర్మాణపనులు చేపట్టినట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. పంచాయితీ ఎక్కడైనా సమస్యలు ఉంటు తమదృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. అద్దెవారిపల్లె సర్పంచ్ గంగయ్య మాట్లాడుతూ కొత్తపల్లె గ్రామంలో డ్రైనేజి సమస్యలు ఉన్నాయని సమస్యను పరిష్కరించాలని అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో తహశీల్దార్ బాగ్యలత, ట్రాన్స్‌కో ఏఈ ముజిబర్‌రెహమాన్, ఇరిగేషన్ ఏఈ దమరకం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మిథున్‌చక్రవర్తి, వెలుగు ఏపిఎం దేవసేన, మండల వ్యవసాయ అధికారిణి జిఆర్.మమతారెడ్డి, ఏపిఓ సుజాత, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# మల్లయ్యకొండ అన్నదాన కమిటీ చిరస్మరణీయం

– అధ్యక్షుడు రమణారెడ్డి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె సమీపంలోని కోసం శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ఆశీస్సులతో కొండ కింద గత మూడు దశాబ్దాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తంబళ్లపల్లె మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ అన్నదానం చేయడం ఆనవాయితీ. ఈ ఏడాది సైతం బ్రహ్మోత్సవాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్నదానం నిర్వహించినట్లు అన్నదాన కమిటీ ఛైర్మన్‌తో పాటు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమణారెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ఏడాది భక్తులు అన్నదాన కమిటీకి రూ.13,74,620 అన్నదానం కమిటీకి విరాళం ప్రకటించారని అందులో రూ.12,26,159 ఖర్చు చేశామని రూ.1,48,461 మిగిలిందని వచ్చే ఏడాది భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం మరింత ఉత్సాహంగా జరుపుతామని కమిటీ సభ్యుల సమక్షంలో తెలిపారు. అన్నదాన కమిటీకి వచ్చిన లక్షలాది మంది భక్తుల సౌకర్యానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ ఛైర్మన్ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఇదే స్ఫూర్తితో అన్నదాన కమిటీ భవిష్యత్తులో వెలుగొందాలని ఆకాంక్షించారు.

# జేఎన్‌టియు కళాశాలలో ఉద్యోగ నియామకాలకు ప్రోత్సాహక పరీక్షలు

కలికిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



కలికిరి జేఎన్‌టియు కళాశాలలో సోమవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం మేగసర్వో ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ప్రోత్సాహక పరీక్షలు నిర్వహించినట్లు ప్లేస్‌మెంటల్ ఆఫీసర్ డాక్టర్ కె.అపర్ణ తెలిపారు. ఈ పరీక్షల్లో కళాశాలలో చివరి సంవత్సరం చదివే సిఎస్ఈ, ఈసిఈ, ఎంఈసిహెచ్, ట్రిబుల్‌ఈ విభాగాలకు చెందిన 192మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ పివి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రోత్సాహక పరీక్షల్లో పాల్గొని తన ప్రతిభను పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు త్వరలో మౌళిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్లేస్‌మెంటల్ అధికారి డాక్టర్ అపర్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ సుభాస్, విద్యార్థులుప పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి చంద్రశేఖర్ ఆజాద్

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



నేటి యువతకు స్వాతంత్ర్య సమరయోధుదు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తి దాయకం అని భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పురస్కరిం చుకొని సోమవారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బిజెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకొని వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ పూర్తి పేరు చంద్రశేఖర్ సీతారాం తివారీ అని, కానీ స్వాతంత్ర్య కాంక్ష కోసం ఆయన పేరు చివర ఆజాద్ అని పెట్టుకున్న మహానుభావుడని, ఆజాద్ అంటే స్వేచ్ఛ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల సహచరుడు ఆజాద్ అన్నారు. నేడు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం, యువతకు ఉద్యోగాల కల్పన కోసం భవిష్యత్ పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. చంద్రశేఖర్ ఆజాద్ ఆదర్శాలను పాటించి వారి అడుగుజాడలలో నడిచినపుడే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, వినోద్, సుమన్, సాయి, ఫణీంద్ర, శంకర్, సుధీర్, శివ, భరత్ పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిరం నిర్మాణానికి రూ.20 వేలు వితరణ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో ఉండే సరస్వతీ శిశు మందిరం నూతన నిర్మాణం కొరకు సోమవారం మైదుకూరు రోడ్ లోని శ్రీరామ బుక్ స్టోర్ యజమాని అమర రాంబాబు కుటుంబ సభ్యులు 20 వేల రూ పాయలు విరాళం నగదును వారి చేతుల మీదుగా సరస్వతీ శిశు మందిరం కమిటీ సభ్యులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్‌కు అందజేశారు. సరస్వతీశిశు మందిరం నూతన భవన నిర్మాణమునకు ముందుకొచ్చి 20 వేల రూపాయలు సహాయం అందించడం పట్ల అమర రాంబాబు కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరికొంత మంది దాతలు ముందుకొచ్చి నూతన భవన నిర్మాణానికి తోడ్పాటు అందించాలని వారు తెలియజేశారు.

# ముందుస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః



పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగాఈ ముందస్తుగా మార్చి 6వ తేదీ జరుపుకోవడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సోమవారం స్థానిక నటరాజ నాట్య కళామందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో షీ యోగా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీసుధాకర్, నటరాజ నాట్య కళామందిర్ వ్యవస్థాపక అధ్యక్షురాలు హరితనగేష్, కోఆర్డినేటర్ కవిత రామచంద్ర, స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మార్చి 6వ తేదీ సోమవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడునని అందులో భాగంగా మహిళలకు నత్య పోటీలు, ఆటల పోటీలు యోగా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొన దలచినవారు 994824442, 7780252713లను సంప్రదించాలని తెలిపారు.

# ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీకి లేదు

టీఎల్ వెంకటేష్

పీలేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఓట్లు అడిగే నైతిక హక్కు వైసీపీకి లేదని సీపీఐ పీలేరు నియోజకవర్గం కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం కోసం ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువకులకు అనేక వాగ్దానాలు చేసి వారిని మభ్యపెట్టి మాప్రభుత్వం మనందరి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి నిరుద్యోగులకు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్నటువంటి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి వాటిని విస్మరించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాలు పైబిన ఇంతవరకు డీఎస్సీ నోటిపికేషన్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచి వారికి జీతాలు సక్రమంగా ఇవ్వలేని పరిస్థితి అన్నారు. మాకు జీతాలు ఇప్పించండి మహాప్రభో అని సాక్షాత్తురాష్ట్ర గవర్నర్‌కు ఉద్యోగ సంఘాలు విన్నవించుకోవడం చూశామన్నారు. ఇలాంటి నేపథ్యంలో వస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వారిని ఏవిధంగా వైసీపీ అభ్యర్థులు ఓట్లు అడుగుతారని వారు ప్రశ్నించారు. ప్రయివేటు విద్యాసంస్థల అధినేతలను భయపెట్టుకుని దొంగ ఉపాధ్యాయ ఓట్లు నమోదుచేసుకుని ఎలాగైనా గెలవడం కోసం విద్యాశాఖ అధికారులను బలి పశువులను చేస్తున్నారన్నారన్నారు. ఇదంతా రాష్ట్రంలో ఉన్న మేధావులు, ఉద్యోగస్తులు, పట్టభద్రులు ఆలోచిస్తున్నారన్నారు. రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఉన్న ఎన్జీవోహోమ్‌లో ఉపాధ్యాయ, పట్టభద్రుల సమావేశం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

# పాతకక్షల వలన ఇద్దరిపై కేసు నమోదు

కలకడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః

మండల పోలీసుస్టేషన్ నందు సోమవారం ఎస్సై తిప్పేస్వామి మాట్లాడుతూ ఎర్రకోటపల్లె పంచాయతీలో నివాసమున్న ఎల్లంకివారిపల్లె దళితవాడలో నివాసం ఉన్న వంగిమల్ల రెడ్డప్ప కుమారు రమేష్ అదే గ్రామంలో నివాసం ఉన్న రెడ్డప్ప అతని సోదరుడు వెంకటేశ్వర్లు కలిసి రమేష్ వద్దకు వెళ్లి పాతకక్షలు వలన ఘర్షణ పడి ఇద్దరు కలిసి రమేష్‌పై దాడిచేసి గాయాలపాలు చేశారని రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లికార్జున, వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

# జగనన్న పక్కా గృహాలకు నీటి వసతి కల్పించిన ఎంపీపీ శ్రీదేవి

కలకడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః



మండలంలోని బాటవారిపల్లె గ్రామ పంచాయతీ గ్రామంలో జగనన్న పక్కా గహాలకు సోమవారం ఎంపీపీ శ్రీదేవి నీటి వసతిని కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న పక్కాగహాలు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు నీటి వసతి లేనందున వారు పక్కా గహాలను నిర్మించుకోవడం చాలా కష్టతరంగా మారిందన్నారు. లబ్దిదారులు ఇచ్చిన అర్జీల మేరకు సంబంధిత అధికారులతో చర్చించి సోమవారం జగనన్న పక్కాగహాలకు పైప్‌లైన్ ద్వారా నీటి వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ ఇరగన్న, హౌసింగ్ ఏఈ రమణయ్య, నాగమణి నాయక్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# కమనీయం సుబ్రమణ్యస్వామి కళ్యాణోత్సవం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః



వాల్మీకిపురం ధర్మపథం శ్రీకార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహదేవాలయంలో కమనీయంగా సుబ్రమణ్యస్వామి కళ్యాణోత్సవం జరిగింది. సోమవారం కత్తికా నక్షత్రం సందర్భంగా ఆలయంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వార్లను ప్రత్యేకంగా వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు అలంకరించి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కళ్యాణమండపంలో కళ్యాణానికి ముస్తాబైన సుబ్రమణ్యస్వామి, వల్లీదేవసేనలకు రక్షాబంధనం బాసింగ దారణ, మంగళ్యదారణ, తలంబ్రాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్దలతో మంత్రోచ్చారణల నడుమ హోమాది కార్యక్రమాలు చేశారు. షిరిడిసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవాట్రస్టు ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# ఘనంగా నరసింహస్వామి 215వ ఆరాధనోత్సవం

– బండలాగుడు పోటీలు – కందుల నాని చేతుల మీదుగా బహుమతులు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



నరసింహస్వామి 215వ ఆరాధనా మహోత్సవం కందుల స్పిన్నింగ్ మిల్ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. తాడిగొట్ల సమీపంలో ఉన్న స్వామి ఆరాదన మహోత్సవం కార్యనిర్వాహకులు ధర్మకర్త గోసుల మునిరెడ్డి, గోసుల సుబ్బరామిరెడ్డి, తాడిగొట్ల సర్పంచ్ విశ్వనాథరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసయాదవ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాలు, ఆరాధన కార్యక్రమాలు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహించారు. విజేతలైన ఎద్దుల యజమానులకు మొదటి బహుమతి, వరుసగా రూ.50వేలు కందుల శివానందరెడ్డి కుమారుడు కందుల చంద్ర ఓబులరెడ్డి (నాని) అందజేశారు. 2వ బహుమతి రూ.40వేలు, 3వ బహుమతి రూ.30వేలు, 4వ బహుమతి రూ.20వేలు, 5వ బహుమతి రూ.15వేలు, 6వ బహుమతి రూ.10వేలు దాతల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పిటీసీ నరేన్ రామాంజనేయులరెడ్డి, ఏపీఐటీ స్టేట్ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డి, అధిక సంఖ్యలో చుట్టుపక్కల ప్రజలు హాజరయ్యారు.

# వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి కాకతీయ యూనివర్సిటీలో వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రీతిని నిర్ధాక్షిణ్యంగా చంపడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వర్మ ప్రశ్నించారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్‌లోని వైఎస్సార్ కూడలి నందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అనంతరం వారు మాట్లాడుతూ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని అతి కష్టం మీద వైద్య విద్యను అభ్యసిస్తుంటే ఆమెను ర్యాగింగ్ చేసి మానసిక క్షోభకు గురిచేసి ఆత్మహత్యగా చిత్రీకరించడం సభ్య సమాజం తల దించుకునే చర్యగా భావిస్తున్నామన్నారు. ఉన్నత విద్య అందించే యూనివర్సిటీలలో ర్యాగింగ్ భూతం ఉండడం దురదృష్టకరం అని, తల్లిదండ్రుల కష్టం నిరంతర కృషి ఆత్మహత్యకు బలై వల్లకాటికి భోజనం అయితే ఈ విషయంపై స్పందించాల్సినటువంటి యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిరంచడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు జరగకుండా ఉన్నత విద్యను అందించే విద్యాపీఠాలలో ర్యాగింగ్ భూతాలు విలయతాండవం చేయకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దేశ భవిష్యత్తుకు పునాదులైనటువంటి విద్యార్థులు ర్యాగింగ్‌కు బలైపోతే దేశం తిరోగమనమే తప్ప పురోగమనం లేదని, నిందితులు ఎంత బలవంతులైనా కూడా చట్టపరంగా వారిని శిక్షించాలని, ఆ శిక్షల ద్వారా ర్యాగింగ్ భూతాలకు కళ్ళెం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఇమ్మానియేలు, సామాజిక చైతన్య సమితి నాయకులు గంగయ్య, దాసరి క్రిష్ణ, అబ్బు సురేష్, బండి ఓబయ్య, మహేంద్ర, రవి, సుంకా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేయండి

–అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మలు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచిఅర్జీలను స్వీకరించారు. ఈ సందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి పదేపదే వచ్చే అర్జీలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పదనలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి సత్వరం పరిష్కరించాలన్నారు. అర్జీలు పరిష్కరించడానికి వీలుకానివి సరైన కారణాలతో అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువులోగా క్లియర్ చేయాలన్నారు. వచ్చిన అర్జీలలో గాలివీడు మండలం గోరాన్‌చెరవు వడిశలవంకకు చెందిన ఏ.సుబ్బయ్య తన భర్త మరణించాడని, తన భర్త పేరున ఉన్న భూమి సర్వేనంబర్ 2368/4 విస్తీర్ణం 2.30 సెంట్లకి పైకి 1.15 సెంట్లు తన పేరు మీద ఆన్‌లైన్ చేయాలని, వీరబల్లి మండలం సానిపాయికి చెందిన్ ఎన్.సిద్దయ్య తన భూమి సర్వేనంబర్ 629లో ఇంటిని నిర్మించుకున్నాను. కాని ఇతరులు నా ఆస్తిలో గోడ నిర్మించుకొనుటకు ఇబ్బందులు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని, టి.సుండుపల్లి మండలం చెన్నంశెట్టిపల్లికి చెంది. జె.బండయ్య అంగన్‌వాడీ టీచర్ పోస్టు ఖాళీ అయిందని, బీసి కులం నోటిఫికేషన్ ఇచ్చారు కానీ ఊరి నందు బీసీలు ఎవరూ లేరు. ఓసికి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా, కలకడ మండలం కోనకు చెందిన కె.వెంకటస్వామి తనకు మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జేసి సంబందిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారి చేశారు.

# క్రీడల సామాగ్రి వితరణ

కడప, ఫిబ్రవరి 27 ప్రభాతవార్తః



కడప నగర శివారులోని ఎర్ర మాసపల్లి ,కొప్పర్తి (శివాజీ నగర్ లోని) ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు కే ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి క్రీడల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు పిల్లల మానసిక ఒత్తిడి ,వికాసానికి ఎంతో తోడ్పాటు అవుతాయని, అదేవిధంగా మానసిక ఉల్లాసానికి దారితీస్తాయని తెలిపారు. క్రీడల సామాగ్రిని కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం సిఎస్సి బి సెక్షన్ విద్యార్థిని విద్యార్థులు మానవసేవే మాధవసేవ గుర్తు చేస్తూ తమ వంతుగా క్రీడల సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. కొప్పర్తి గ్రామం అసిస్టెంట్ ఇంజనీర్ జగదీశ్వర్ రెడ్డి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సునీల్ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, పాల్గొన్నారు.

**LOSS OF ORIGINAL DOCUMENT**
**PUBLIC CAUTION NOTICE**

General Public is hereby informed that my client **Sri Akepati Satyanarayana Vikram** S/o Rajnikanth Reddy, and Smt Akepati Archana Reddy W/O A S Vikram Occupation: Business R/o: D.No. 4/223, Main Road, Rajampeta, Annamaiah District (Earstwhile Cuddapah District), Andhra Pradesh is the absolute owner and possessor of the Flat No. 601, bearing Municipal No. 8-1-299/A/75P/76/AHT/601-D having a built up area (including common areas) of 2830 Sq. Ft., on Fifth Floor with three car parking slots in Block-D of the Residential Apartments namely "Aditya Hilltop"along with an undivided share of land admeasuring 140 Sq. Yards out of Ac.3-05 Gts., in Survey No. 75/P and 76 of T.S.No.15/1, 2 & 3, Block-1(Old No.A), Ward-8 (Old No.13), Shaikpet Village and Mandal, Hyderabadhaving acquired from its original ownerfrom M/s. MARM REALTY PRIVATE LTD., Rep. by its Director T. Mallikarjuna Reddy who inturn purchased the same vide Regd. sale deed document No.1142/2010 dated 31-03-2010 of SRO Hyderabad South. My client states that recently when he was travelling from his residence to Obulavaripally in Motor Cycle for the purpose of Xerox he lost the original link document No. 1142/2010 dated 31-03-2010 of SRO Hyderabad South and could not be traced yet even after his best efforts.

If any member of general public has found the said original registered sale deed document No. 1142/2010 dated 31-03-2010 of SRO Hyderabad South may approach the undersigned to handover the same. If founder of the said document misuses the same he/she shall face the consequences.

**Sd/- S. Shekhar Reddy, Advocate**
H.No. 3-9-419/1, Saraswathinagar Colony Old Checkpost, LB Nagar, Hyderabad mobile # **9848092440.**
Date: 27-02-2023

# ఆక్రమణలపై నివేదికలు ఇవ్వండి

పుల్లంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పుల్లంపేట మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఆక్రమణలపై సర్వేల టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పుల్లంపేట తహశిల్దార్ నరసింహకుమార్ తెలిపారు. సోమవారం గ్రీవెన్‌సెల్ కార్యక్రమంలో భాగంగా ఆయన విఆర్‌ఒలతోను, సిబ్బందితోను నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ టీమ్ పూర్తిగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలని కోరారు. 8వ అసైన్‌మెంట్ కొరకు 883 సర్వేనంబరు సర్వే చేయడం జరిగిందని, ఇందులో కుంటలు ఉన్న భూమికి, ఈ భూమికి సరైన సరిహద్దు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు వత్తలూరు పంచాయతి లేబాకువారిపల్లె గ్రామానికి సంబంధించి ఇంటిపట్టా 497/2లో నన్నపనేని పద్మావతి అనే మహిళ ఇంటిపట్టా వివాదం విషయంలో తహశిల్దారు ఎస్ఐ సుబ్బారెడ్డితో మాట్లాడి రికార్డులు సక్రమంగా ఉన్నాయని, వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెప్పడం జరిగింది. అక్కడే ఉన్న ఎంపిపి కూడ ఎస్ఐతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్‌లు, కార్యాలయ సిబ్బంది, సర్వేయర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 30వ వార్డుకు సంబంధించిన ఓటర్ల జాబితా విడుదల

బద్వేలు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



మున్సిపాలిటీలోని 30వ వార్డుకు త్వరలో ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు వార్డుకు సంబంధించిన ఓటర్ల జాబితాను మున్సిపల్ కమీషనర్ కృష్ణా రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ 30వ వార్డుకు త్వరలో రాష్ట్ర ఎన్నికల ఆదేశాల ప్రకారం ఎన్నికలు జరుగుతున్నట్లు త్వరలో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అవుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఆ వార్డులో ఉన్న ఓటర్ల వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఓటర్ల జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కార్యాలయంలో తెలియజేయాలని వారు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం, బద్వేలు రెవిన్యూ కార్యాలయం, గోపవరం రెవిన్యూ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పోష్టాఫీసు కార్యాలయంతో పాటు అన్ని సచివాలయాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు ఉన్న వారు తమ దృష్టికి తీసుకువస్తే అభ్యంతరాలపై పరిశీలిస్తామని కమీషనర్ కృష్ణా రెడ్డి తెలిపారు.

# స్పందన అర్జీదారులకు ఉచిత భోజనం

రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లాకలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయాలకు వచ్చే గ్రీవెన్‌సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో చేపట్టి న అన్నదాన కార్యక్రమం సోమవారం పదకొండవ వారానికి చేరుకుంది. వారం వారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో దాతల సౌజన్యంతో గ్రీవెన్‌సెల్ రోజున జిల్లా వ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండటం హర్షణీయమని జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తునా న్రు. ఈ కార క్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, హబీబుల్లాఖాన్, తబ్రేజ్‌ఖాన్, ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుని మాన్యం భూములు ఆక్రమణకు గురిఅయితే సహించేది లేదు

–ధర్మకర్త పురుషోత్తం నాయుడు

వీరబల్లి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



మండలంలో మట్లి కోదండరామస్వామి ఆలయ మాన్యం భూములు ఆక్రమించుకుంటే సహించేదిలేదని మట్లి కోదండ రామస్వామి ఆలయ ధర్మకర్త పురుషోత్తం నాయుడు తెలిపారు. సోమవారం మట్లిలో ఆలయానికి సంబందించిన భూములు రెవెన్యూ సిబ్బందితో ఆయన రిసర్వే చేయించారు. మట్లి ప్రజలు ఇటీవల మాన్యం భూముల్లో రోడ్డు మార్గం ఎటువంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న దర్మకర్త వెళ్లి పరిశీలించి ఆపివేశారు. రైతులకు అనుకూలంగా వారికి ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గం వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్లి కోదండ రామాస్వామి ఆలయానికి సంబందించిన భూములు ఎవరైనా ఆక్రమించుకున్నా, అనుమతి లేకుండా ప్రవేశిస్తే ఊరుకునేది లేదన్నారు. రీ సర్వే చేసి, రికార్డులను సంబందించిన అధికారులకు అప్పజెప్పాలన్నారు. ప్రతి ఏటా నిర్వహించే మాన్యం భూములు వేలం పాటలో రైతులు పాల్గొని డబ్బులు చెల్లించి పొందాలన్నారు. అంతేకాని ఇష్టం వచ్చినట్లు ఆక్రమిస్తే సంబందించిన అధికారులకు కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీకొని ఇద్దరికి గాయాలు

రామాపురం.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్లో రోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు లారీలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలుయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీస్‌ల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి వైపు నుంచి కడపకు వెళ్తున్న టిఎన్ 23సిఎల్ 0037 నంబర్ గల జిప్సం లారీని వెనుకవైపు నుంచి ఏపి03టిఇ 9636 నంబర్ గల లారీ వేరుశనగ పప్పుతో వెళుతున్న లారీ ముందు వైపు వెళ్తున్న లారీని ఢీకొంది. శనగపప్పు తీసుకెళ్తున్న డ్రైవర్ శనగపప్పు తీసుకెళ్తున్న లారీ డ్రైవర్ సురేష్‌కు రెండు కాళ్ళు విరగగా క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి రామాపురం పోలీస్‌లు చేరుకుని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించి ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

# టిడిపి వెంటే ముస్లీం మైనార్టీలు

–మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

చిన్నమండెం.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ముస్లీం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికలలో ముస్లీం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తారని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం బోనమల పంచాయతీలో టిడిపి శ్రేణులతో రాష్ట్రానికి ఇదేమి కర్మ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీలు ఉద్దేశించి మాట్లాడుతూ టిడిపి ప్రతి ఏటా ముస్లీం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2015-16కు గాను 540 కోట్లు, 2016-17 కు గాను 710 కోట్లు, 2017-18కి గాను 840 కోట్లు, 2018-19కి గాను 1140 కోట్లు రూపాయలు నిధులు కేటాయించి సంక్షేమ పథకాల ద్వారా అరు ్లైన మైనార్టీలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇమాములకు గౌరవవేతనం రంజాన్ నెలలో ముస్లీం లకు రంజాన్‌తోఫా, స్వయం ఉపాధి పొందుటకు తక్కువ వడ్డీతో రుణాలు అందజేశామన్నారు. తాను ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటుంటే ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం ఏమి చేసిందో తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు బెల్లం నరసింహారెడ్డి, బోనమల ఖాదర్‌వలి, చెన్నకృష్ణరెడ్డి, నసీర్‌ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు

# గ్రామ పంచాయతీల్లో ఇండ్ల నిర్మాణాలకు లేఅవుట్‌లకు అనుమతులు తప్పనిసరి

–జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ

రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలలో కూడా ఇండ్ల నిర్మాణాలకు, లేఅవుట్‌ల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ సూచించారు. సోమవారం రాయచోటి పట్టణ పరిధిలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి ఆద్వర్యంలో రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో 300 చదరపు మీటర్‌ల కంటే తకు ్కవ వైశాల్యం గల ఇంటి నిర్మాణాల ప్రక్రియ అనుమతులపై ఎంట్రో ల్యాబ్స్ తయారు చేసిన వెబ్ అప్లికేషన్ పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కలి ్పంచారు. ఈ వెబ్ అప్లికేషన్ తీసుకోవడం వలన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడానికి సులభతరమే కాకుండా పారదర్శకత పెరుగుతుందన్నారు. అలాగే పంచాయతీలలో అక్రమ నిర్మాణాలు, అనధికార లేఔట్‌లపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుడా వైస్ చైర్మన్ నందన్, ప్లానింగ్ అధికారిణి శైలజ, ఏపివోలు ఆసీఫ్, కృష్ణసింగ్, రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ పోటీ పరీక్ష ప్రతిభ చాటిన శ్రీసాయివికాస్ పాఠశాల విద్యార్థులు

అభినందించిన యాజమాన్యం

చిట్వేలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



హైదరాబాద్‌కు చెందిన 2కె11 సంస్థ నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ పోటీ పరీక్షల్లో చిట్వేలికి చెందిన శ్రీసాయి వికాస్ హైస్కూల్ నుంచి 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా సుమారు 120 మంది 90 శాతం మేర తమ ప్రతిభను కనబరచి సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ తిరుమల చిన్నయ్యరెడ్డయ్యనాయుడు సోమవారం పేర్కొన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ వారికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందించారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను చాటి తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని కోరారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో

రామాపురం.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



మండలంలోని సరస్వతి పల్లి గ్రామ సచివాలయాన్ని సోమవారం ఎంపిడివో హైదర్‌వలి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకువచ్చి వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామాల నుంచి సచివాలయాలకు వచ్చిన వారిని గౌరవించాలని వారి ద్వారా సమస్లయు కనుక్కొని వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బినామి విఆర్‌ఏపై చర్యలు తీసుకోండి

రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాన్‌చెరువు బినామి విఆర్‌ఏ మరియు విఆర్‌వో అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌కు సోమవారం పలువురు బాధితులు పిర్యాదు చేశారు. జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలు లబ్దిదారులు నుంచి ఒక్కొక్కరి దగ్గర పది నుంచి 20 వేల రూపాయలు వసూలు చేసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. భూమిలేని వారికి భూములు పట్టాలు ఇప్పిస్తామని భారీ మొత్తంలో వసూళ్ల చేసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఈ అక్రమ వసూళ్ల దాదాపు కోటి రూపాయలు ఉంటుందని ఉన్నత స్థాయి అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూస్తాయని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు, శివారెడ్డిలు ఆరోపించారు.

# ఆక్రమిత భూములపై స్పందించిన తహసీల్దార్

– భూమిలో హెచ్చరిక బోర్డులు నాటిన అధికారులు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ పొలం కుంట సర్వే నెంబర్ 845 కుంటను కొందరు ఆక్రమించడంతో వార్తా కథనానికి స్పందించిన తహసీల్దార్ పీర్‌మున్నీ భూమిలో హెచ్చరిక బోర్డులు నాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించినా, అన్యాక్రాంతం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ఎక్కడైనా పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని ఆమె అన్నారు. రెవెన్యూ అధికారులు, వీఆర్ఏలు వారి వారి గ్రామ పరిధిలో రెవెన్యూ భూములు ఆక్రమితకు గురవుతున్నప్పుడు వెంటనే తమకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో మనోహర్, వీఆర్ఏ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# దేవరలో నాయకుల సందడి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండలంలోని పాలెం గొల్లపల్లి, దప్పేపల్లి, వేములవాండ్లపల్లి గ్రామాల్లో జరిగిన దేవరకు సోమవారం మాజీ టీటీడీ పాలక మండలి సభ్యుడు ప్రసాద్ బాబు లక్కిరెడ్డిపల్లె మాజీ శాసనసభ్యుడు గడికోట ద్వారకనాథ్‌రెడ్డి రాయచోటి టీడీపీ నాయకుడు మడ్డిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు దేవరలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి అభిమానులతో నాయకులను తమ ఊర్లకు పిలిపించుకొని విందులు ఇచ్చారు. అయితే ఈ నలుగురు నాయకులు పల్లెల్లో పర్యటించి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లారు. వారి వారి ఆప్యాయతతో గజమాలతో స్వాగతాలు పలుకుతూ గృహాలకు ఆహ్వానించారు. ఏది ఏమైనా సోమవారం ఈ రెండు గ్రామాల్లో నాయకుల సందడి సందడిగి మారింది. ఈ కార్యక్రమంలో కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రజాక్, మాజీ సింగిల్ విండో ఎర్రంరెడ్డి బాలసుబ్బారెడ్డి, మస్తాన్, వీరాంజి, నాగిరెడ్డి, బడుగు వాసుదేవుడు, బీసీ నాయకులు రామాంజనేయులు, వవినయ్‌కుమార్‌రెడ్డి, చలపతి, చాను, దయ, ముస్లిం, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుతనా? లేదా ఐనాన?

బెంబేలెత్తిస్తున్న అనుమానాలు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట గ్రామ పంచాయతి పరిధిలో గత రొండు రోజుల క్రితం చిరుత సంచరిస్తున్నదని సమాచారం రావడంతో గ్రామ పంచాయతిలో ఉన్న ప్రజలు బిక్కు బిక్కుమంటూ అనుమానాలతో జీవిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పొద్దుతిరుగుడు పంటల మధ్యలో అడుగుజాడలు కనపడడంతో ప్రజల్లో ఒకింత ఆలోచన రేకిత్తించాయి. ముఖ్యంగా గొర్రెల కాపరులు, మేకల యజమానులు పొలాల్లో పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ జీవనాన్ని గడుపుతున్నారు. ముఖ్యంగా మొదటి రోజు అటవీశాఖ అధికారులే అనుమానాలు రేకెత్తించడం ఒక అనుమానమైతే అందుకు నిదర్శనంగా అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో కాలి గుర్తులు చిరుతవేనని అనడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. ఈకోవలో కొంతమంది ఐనా అని అనడంతో పూర్తిస్థాయిలో చిరుతనా? ఐనానా అని ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అటవీశాఖ అధికారులు చిరుత ఆనవాళ్లను గుర్తించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మార్చి 5లోగా ఓటరు స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలి

–వాలంటీర్లును ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించకూడదు : –కలెక్టర్

రాయచోటి.ఫిబ్రవరి27 ప్రభాతవార్త



మార్చి 5లోగా ఓటరు స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని, వాలంటీర్‌లను ఎన్నికల ప్రక్రియకు ఉపయోగించకూడదని, గృహ నిర్మాణం మరియు కార్మికులు సమీకరణపై దృష్టి సారించాలని, అసంతృప్తితో ఉన్న స్పందన దరఖాస్తులను తగ్గించాలని, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులును ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి ఓటరు స్లిప్పులు 100శాతం పంపిణీ, అన్ని పోలింగ్ కేంద్రాలలో సరైన ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించారు. స్పందనకు సంబందించి స్పందన దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో రావడానికి గల కారణాలు అడిగారు. సచివాలయాలలో 100 శాతం హాజరు ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణానికి సంబందించి బిబిఎల్ నుంచి బిఎల్ దశ మార్పిడి మరియు బిఎల్ నుంచి ఆర్ఎల్ దశల మార్పిడిపై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఈ హౌసింగ్ తదితర అధికారులను స్టేజీ మార్పిడిపై దృష్టిసారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాయచోటి, మదనపల్లి ఆర్డీవోలు రంగస్వామి, మురళీ, తహశీల్దార్‌లు, ఎంపిడివోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొట్టాల గ్రామంలో రామల్లు చివరి గడపగడప కార్యక్రమం

రాజుపాళెం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త.



మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో సోమవారం చివరి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వైసిపి నాయకులు దొంతిరెడ్డి రంగారెడ్డి ఆద్వర్యంలో వైసిపినాయకుల సందోహంతో ఘనంగా జరిగినది.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగుతూ గ్రామ సమస్యలను పరిష్కరించుటకు కొట్టాల గ్రామానికి ప్రధాన్యత నిస్తానని తెలిపారు. త్రాగునీరు,రోడ్లు ,మురుగు కాలువలు వంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.కూలూరు గ్రామంలోని చర్చిని సందర్శించి క్రిష్టియన్‌లతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరశింహ్మారెడ్డి,వైస్ యంపిపి వెలవలి నారాయణరెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, రాజారామ్మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,గౌతంరెడ్డి,మధుసూధన్‌రెడ్డి,జ్ఞానానందు, బలరామిరెడ్డి, శివనాగిరెడ్డి,రమణారెడ్డి,రాజశేఖర్‌రెడ్డి,టిటిడి బోర్డు డైరెక్టర్ మారుతీప్రసాద్,కామిశెట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఆగంతకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వేంపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



వేంపల్లెలో గత నెల 17 నుండి ఫిబ్రవరి 27వ తేదీ వరకు వరుసగా కార్లు, ద్విచక్రవాహనాలకు నిప్పు పెడుతున్న ఆగంతకుడిని వేంపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ జి.వెంకటేశ్వర్లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుండి వరుసగా మూడు కార్లు, ఐదు ద్విచక్రవాహనాలకు నిప్పు పెట్టిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున 4. 45గంటల ప్రాంతంలో అమ్మవారిశాల ఎదురుగా ఉన్న వీధిలో దొంతు సంతోష్ కారుకు పెట్రోలు పోసి నిప్పుపెట్టారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలను అదుపుచేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలింఆరు. సీసీ ఫుటేజిని పరిశీలించారు. ఒక వ్యక్తి కారుకు పెట్రోలు పోసి నిప్పు పెట్టడాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆ వ్యక్తి ఎవరన్న కోణంలో విచారణ చేయగా అదే వీధికి చెందిన ఖాసింబి కుమారుడు సిద్దిక్ అబిద్ (మతి స్థిమితం లేని వ్యక్తి)గా గుర్తించారు. అయితే ఇతను మంచి స్వర్ణకారుడని, దుబాయ్ వంటి దేశాల్లో పనిచేసి మంచి గుర్తింపు పొందారన్నారు. ఇతనికి 15ఏళ్ల క్రితం వివాహం కాగా కొన్ని కుటుంబ కారణాల వలన పదేళ్ల క్రితమే భార్య వదిలేని వెళ్లిపోయిందన్నారు. అప్పటి నుండి మతిస్థిమితం కోల్పోయి అమ్మవారిశాల వెనుకవైపు పొలాల్లో సంచరిస్తూ తల్లి ఖాసింబి సోదరుడు ఆటోడ్రైవరు వలి దగ్గ ఉండేవాడన్నారు. ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా కార్లు, ద్విచక్రవాహనాలకు నిప్పు పెడుతుండేవాడన్నారు. ఆగంతకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి, వారి సూచనల మేరకు విశాఖపట్నం మానసిక ఆసుపత్రికి తరలిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు శంకరయ్య మృతి

–కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ శ్రేణులు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండల మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్ సోదరుడు తమ్మెద శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఆయన భౌతిక కాయాన్ని ఉమ్మడి జిల్లాల జడ్పీటీసీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ మండల కమిటీ ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి తదితరులు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ తిరుపాల్‌ను పరామర్శించారు. అన్ని విధాలా పార్టీలో చురుగ్గా పాల్గొనే వారని ఇలాంటి వ్యక్తి మృతి చెందడంతో పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తల్లెం వెంకటరమణారెడ్డి, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, రైల్వే బోర్డు సలహాదారుడు భరత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కేసులను చాకచక్యంగా ఛేదించిన పోలీసులు

– సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :



ఇటీవల బద్వేలు ప్రాంతంలో ఓ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రోజుకు 3 వేల రూపాయలు సంపాదించుకునే అవకాశం ఉందని తన వద్ద విడతల వారీగా 16 సార్లు 10 బ్యాంకు అకౌంట్లలోకి యుపిఐల ద్వారా 10 లక్షలా 26 వేలు రూపాయలు నగదు కొల్లగొట్టిన వ్యక్తిని బద్వేలు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎస్ఐ కత్తి వెంకట రమణ తమ పోలీసు సిబ్బంది రవి, రఫీతో కలిసి ఇతర రాష్ట్రమైన రాజస్థాన్‌లోని సిరోహి జిల్లా, బసంత్ ఘర్‌కు వెళ్లి రజత్ సక్సేనాగా గుర్తించి అతనిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. బ్యాంకు ఖాతాలలో ఉన్న ప్రజల సొమ్మును ఆన్‌లైన్ ద్వారా దోచుకునే సైబర్ నేరగాళ్ళను చాకచక్యంగా గుర్తించడం పట్ల జిల్లా ఎస్పీ అన్బురాజన్ బద్వేలు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ, పోలీసు సిబ్బంది రవి, రఫీని అభినందిస్తూ వారికి రివార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ మాట్లాడుతూ సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాట్సాప్, టెలిగ్రామ్ యాప్‌ల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను ఓపన్ చేసి సైబర్ నేరగాళ్ళ మోసానికి గురికావద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడిన వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు.

# ప్రజలు ఎబిజిపి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అధిక వడ్డీలకు ఆశపడితే నష్టపోతారు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త





ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రజల కోసం అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పీల్డ్ ఆఫీసర్ హరీష్ కోరారు. సోమవారం మండలంలోని శేషమాంబాపురంలో ఎపిజిబి సేవలను వివరిస్తూ కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన కళాజాత కళాకారులు నాగరాజు, వరప్రసాద్‌లు ఎపిజిబి అందిస్తున్న పథకాల గురించి మ్యాజిక్ చేస్తూ చాలా చక్కగా వివరించారు. అటల్ పెన్షన్ యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాల గురించి వివరించారు. 18 నుంచి 70 సంవత్సరాల లోపు వారు బ్యాంకులో ఖాతా ఉంటే యేడాదికి 20 చెల్లించే ప్రమాదవశాత్తు 2 లక్షల బీమా పొందవచ్చు అన్నారు. అలాగే 18 నుంచి 50 సంవత్సరాల లోపు వారు యేడాదికి 436 చెల్లిస్తే సహజ మరణమైనా 2 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. తక్కువ ప్రీమియంతో అధిక బీమా తమ కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమవద్ద ఉన్న సొమ్మును బ్యాంకుల్లో పొదుపు చేసుకోవాలని కోరారు. బ్యాంకులో దాచుకొంటే ప్రజల సొమ్ముకు భద్రత ఉంటుందన్నారు. అలా కాకుండా అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చినట్లయితే నష్టపోతారని వివరించారు. బ్యాంకులో ఉంటే ఎప్పుడు కావాలనుకొంటే అప్పుడు తీసుకోవచ్చునని వివరించారు. ఎపిజిబిలో తక్కువ వడ్డీతో బంగారు రుణాలను అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర కె.నరసింహులు, బ్యాంకు సిబ్బంది ప్రశాంత్, గ్రామ ప్రజలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.